మన

# ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 75 బుధవారం, జనవరి 8-2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


# గల్ఫ్ కువైట్ ఆపద్బాంధవుడు జీలకర మురళి రాయల్

**ఆయన పుట్టింది ఆంధ్రప్రదేశ్ లోనే ఓ పల్లెటూరులో దేశం కానీ దేశంలో తానే అప్పన్న హస్తం గా నిలుస్తున్న జిలకర మురళి రాయల్కువైట్ లో ఒక తెలుగు వారే కాదు భారతీయులు అందరి మమతలను పెనివేసుకుంటున్న ఆపదబాంధవుడు నేను ఉన్నానంటూ భారతీయులకు భరోసా ఇస్తున్న జీలకర మురళి రాయల్అందుకే అతను అందరి హృదయాలలో స్థానం పొందుతున్నారు ఒక తెలుగు వారిలా పుట్టడం ఎంతో గౌరవంగా ఉందని భారతీయులు కొనియాడుతున్నారు గ్రామీణ ప్రాంతాల నుంచి అగ్రగామిగా దేశం కానీ దేశంలో ఎదుగుతున్న తెలుగు బిడ్డ అభినందనలు వెదజల్లుతున్నారు ప్రజలు కువైట్ లో స్ఫూర్తిదాయకంగా జీలకర మురళి రాయల్ సేవలు ముందుకు అందించారు గల్ఫ్ దేశాలలో కష్టాలలో ఆదుకుంటున్న తెలుగు బిడ్డ బిఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం ఆయన నైజం ప్రజాసేవకే నా జీవితం అంకితం భావనలు నడుస్తున్న జీలకర మురళి రాయల్ మానవ సేవలో మునికాడిన మురళి రాయల్ ప్రజా శ్రేయసే లక్ష్యంగా ప్రతి ఒక్కరి హృదయంలో నిలిచి సేవా కార్యక్రమంలో ముందుకు సాగుతున్న జిలకర మురళి రాయల్ కరోనా సమయములో కరోనా విపత్తర పరిస్థితిలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలతో పాటు గల్ఫ్ దేశాలైన కువైటీ, సౌదీ యా,దుబాయ్,ఇజ్రాయిల్,మస్కట్, దేశాలలో సోషల్ మీడియాల ద్వారా ప్రజలను చైతన్యపరిచారు కాపు బలిజ సేవా సంఘం కువైట్ అధ్యక్షులు జిలకర మురళి రాయల్ కి కరోనా వారియర్ సర్టిఫికెట్లు అందజేశారు కువైట్ దేశంలో అనేక రూపాలలో మరణించిన సుమారు వేలదిమంది పైచిలుకు మృతదేహాలను అన్ని విధాలుగా సహకరించి ఇండియాలో ఉన్న బంధుమిత్రులకు చివరి చూపు చూసే వరకు అన్ని దగ్గరుండి వాళ్ళ ఇంటికి పంపించిన వ్యక్తి జీలకర మురళి రాయల్**

## జీలకర మురళి రాయల్ ప్రస్తావనం:

మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా,:అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం పెనగలూరు మండలానికి చెందిన వాస్తవ్యులు జిలకర పెద్ద సుబ్బన్న, రామ సుబ్బమ్మలకు జన్మించాడు చిన్నతనం నుంచి



తండ్రి వ్యాపార రంగంలోనూ రాజకీయరంగంలోనూ గ్రామంలో చురుకుగా ఉండేవాడు ఆనాటి నుంచి రాజకీయాల పట్ల అసక్తి ఉండేది తన తండ్రి తోటి ప్రజలు ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు చేతనైన సాయం చేయడంతో తను కూడా ఆ దశలో వెళ్లాలని కోరిక బలంగా ఉండేది. రాజంపేట పరిసర ప్రాంతాల నుంచి అనేకమంది జీవనోపాధి కోసం గలుపు దేశాలకు వెళుతూ ఉంటారు అతను పదవ తరగతి వరకే చదువుకొని తను కూడా గలుపు దేశాలకు వెళ్ళాడు అక్కడ ఉద్యోగరీత్యా స్థిరపడడంతో చిన్ననాటి నుండి తనకున్న ఆ మంచి లక్షణం ఎంతోమంది కష్టాల్లో ఉన్న వారికి సాయం చేసి అనేక రకాలుగా వారు ఇబ్బందులను తొలగించి స్వదేశానికి పంపించడం జిలకర మురళి రాయల్ ప్రత్యేక ఆపదలో గలుపు దేశంలో భారతీయులు ఉన్నారని తెలిస్తే ఇతను తన జిల్లా వాడు తన రాష్ట్ర వాడ అని ఆలోచించకుండా దేశంలో ఎవరికైనా ఏ ప్రాంత వాసికైనా సహాయం చేయడంతో ఆయన సహాయ సహకారాలు గల్ఫులో విస్తరంగా ఉన్నాయని అక్కడ ప్రజలు అక్కడ ప్రజలు చర్చించుకుంటారు భారత ఎంబీసీ అధికారితో మాట్లాడి అనేక రకాల సమస్యలను పరిష్కరించి కష్టాల్లో ఉన్న భారతీయులను స్వదేశానికి పంపించడంలో మరి ఏదైనా సమస్యలు ఉన్నా కూడా తక్షణమే స్పందించే హృదయం జిలకర మురళి రాయల్ ది అక్కడ ప్రజల అభిమానాన్ని చేరుకున్నాడు ఆయన మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని భవిష్యత్తు ఉజ్వలరంగా ఉండాలని ప్రజలు చర్చించుకుంటున్నారు ఎంతోమంది గుండెపోటుతో యాక్సిడెంట్ ఆత్మహత్యలు ఇలా రెండు వేల మందికి పైగా స్వస్థలానికి చేర్చిన ఘనత జీలకర మురళి రాయల్ దక్కుతుంది గల్ఫ్ సేవకుని ఇండియా రాక రెండు తెలుగు రాష్ట్రాల గల్ఫ్ బాధితుల కష్టాలను తీరుస్తున్న



మహానుభావుడు........ కువైట్..... మన రెండు తెలుగు రాష్ట్రాల నుంచి చాలామంది వలస కార్మికులు పొట్ట చేత పట్టుకుని బ్రతుకు తెరువు నిమిత్తం మహిళలు పురుషులు ఎన్నో సంవత్సరాల నుండి గల్ఫ్ దేశాలకు పయనిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి అధిక మొత్తంలో కువైట్ దేశానికి వెళు తుంటారు. ఈ క్రమంలో అక్కడికి



వెళ్లిన తర్వాత మనకు ఇక్కడ జీవన శైలి వేరు అక్కడ జీవనశైలి వేరుగా ఉంటుంది . అక్కడ జీవనశైలి మనం అలవర్చుకునే వరకు చాలా కష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. చాలామంది కొన్ని సంవత్సరాలుగా అక్కడే జీవనం కొనసాగిస్తూ ఉంటారు. కొంతమంది




చాలా బాధలను చాలా కష్టాలను ఎదుర్కొన్న వాళ్ళు కూడా ఉంటారు. దిక్కుతోచని పరిస్థితులు ఎదుర్కొన్న వాళ్లు కూడా ఎంతోమంది ఉన్నారు. అలాంటప్పుడు ఇక్కడి నుంచి కుటుంబాన్ని భార్యాబిడ్డల్ని అదేవిధంగా తల్లిదండ్రులను సర్వం వదిలి అక్కడకు చేరుకున్న తర్వాత. కష్టం ఎదురైనప్పుడు ఎవ్వరూ తీర్చలేని పరిస్థితి. ఒకవేళ ప్రమాదవశాత్తు అక్కడ మరణిస్తే ఆ బాధ ఇక్కడున్న కుటుంబ సభ్యులు గానీ అక్కడున్న సన్నిహితులు గాని ఆ యొక్క మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు చేరవేలేని పరిస్థితుల్లో ముఖ్యంగా గుర్తొచ్చే మొట్టమొదట వ్యక్తి కువైట్లో మనిషి రూపంలో ఉన్న దైవ సమానుడు మన ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ మారుమూల గ్రామంలో జన్మించి కువైట్లో గల్ఫ్ సేవకుడిగా ఎంతోమంది కష్టాలు తీర్చిన జిలకర మురళి రాయల్. ఒక మనిషి చనిపోతే మనకెందుకులే అని పోయే ఈ రోజుల్లో మన వాళ్ళు ఎవరైనా ప్రమాదవశాత్తు అక్కడ మరణిస్తే మొట్టమొదటిగా గుర్తొచ్చే వ్యక్తి జిలకర మురళి రాయల్ ఆయనకు ఒకసారి



ఫోన్ చేసి సమాచారం అందిస్తే అందిన వెంటనే ప్రమాదం జరిగిన చోటికి చేరుకుని దేశం కాని దేశంలో అక్కడ కువైట్ వాళ్ళతో మాట్లాడి ఆ మృతదేహం భారతదేశం చేరేంతవరకు ఆయన సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తాడు ఎవరికో కష్టం వస్తే మనకెందుకులేని పోయే ఈ రోజుల్లో ఇలాంటి మంచి మనిషి మనసున్న మనిషి మన ఆంధ్రప్రదేశ్లో పుట్టడం గల్ఫ్ దేశంలో ఉన్న వాళ్ళందరి అదృష్టంగా అందరూ భావించక తప్పదు ఒకటి కాదు రెండు కాదు కొన్ని వేల మృతదేహాలను ప్రమాదవశాత్తు కువైట్లో మరణించిన వాళ్ళని కువైట్ నుండి ఇండియాకు రప్పించడంలో ఈయన ఒక వారధిలా ఉన్నాడు అనడంలో అతిశయోక్తి లేదు. ఇలాంటి మంచి మనుషులు మనసున్న మనిషి దైవ సమానుడు జిలకర మురళి రాయల్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఇలాంటి సేవలు మరెన్నో అందించాలని ఈయన ఉన్నత శిఖరాలను అవరోధించాలని గల్ఫ్ లో ఉన్న ప్రతి ఒక్క తెలుగు బిడ్డలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

